# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

బుధవారం 17 జూలై 2024

పేజీలు : 11


## సిఎం సహాయనిధి పేదలకు వరం



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 16) :చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య తన నివాసంలో షాబాద్ మండలం మిద్దెం గూడ గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతు చికిత్స చేసుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి సహాయానిధి నుండి రూ. 2,50,000/- ఎల్ఓసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు రవీందర్ నాయక్,మహేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంటయ్య,శేఖర్, మహమ్మద్ అహ్మద్ జానీ, జిట్ట శ్రీనివాస్,రవి,కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మర్పల్లి మండలానికి ఇండస్ట్రీరియల్ పార్క్

- ప్రతిసంక్షేమాన్ని గడపగడపకు అందిస్తాం
- అతి త్వరలో ఆరుగ్యారంటీలు
- స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్





మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై16)

మర్పల్లి మండలానికి గతంలో ఇచ్చిన హామీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే సదుద్దేంతో మర్పల్లి మండలానికి ఇండస్ట్రీరియల్ పార్కును ఏర్పాటు చేయడానికి కృషిచేస్తున్నట్లు తెలంగాణా అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ తెలిపారు. మర్పల్లి మండలంలోని వివిధ గ్రామాల లబ్ధీ దారులకు కళ్యాణలక్ష్మి, షాధి ముభారక్ చెక్కులను ఆయన అంద జేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిని బహిరంగా సమావేశములో ఆయన మాట్లాడుతూ గతంలో తాను మంత్రీగా ఉన్నప్పుడే మండలంలోని ఘణాపూర్‌లో ఇండస్ట్రీరియల్ పార్కు కోసం సర్వేలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభూత్వం అభివృద్ధిని మరిచి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందనిఅయిన సి.ఎంఠ వైపు అప్పులు కడుతూ మరోవైపు జీత బత్యాలు,సంక్షేమాలు ఇవ్వడంలో ముందకు సాగుతున్నారనీ తెలిపారు.

మిగతా 3లో

## చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో వైద్యుల కొరత

- ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం కరువై ప్రైవేట్ ఆసుపత్రుల వైపు పరుగులు
- పేరుకే 50పడకల ఆసుపత్రి
- 100 పడకల ఆసుపత్రి నిర్మించాలి
- వైద్యుల కొరత తీరిస్తేనే రోగులకు ప్రయోజనం
- ఇంచార్జీ సూపరింటెండెంట్ సోమశేఖర్



చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 16) ః

పేదలు పెద్దాసుపత్రిగా భావించే చేవెళ్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్న గర్భిణీలు,రోగులకు వైద్యంపై నమ్మకం కరువైంది. మధ్యాహ్నం రెండు తర్వాత చేవెళ్ల ఆసుపత్రికి వస్తే వైద్యులే ఉండరని పలువురు ఆరోపిస్తున్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రమైన చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత వేదిస్తుంది. 21మంది వైద్యులు పని చేయాల్సిన చోట కేవలం 9మందే ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. వైద్యుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆసుపత్రుల వైపు పరుగులు తీస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని వైద్యుల కొరతను తీర్చి వైద్య సేవలు మెరుగుపర్చాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్యుల కొరత

తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి 11మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు మంజూరు కాగా ప్రస్తుతం ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారు. 9పోస్టులు ఖాళీ ఉన్నాయి. అలాగే ఏడుగురు డిప్యూటీ సివిల్ సర్జన్లు పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం ముగ్గురే ఉండడంతో నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సివిల్ సర్జన్ పోస్టులు మూడు ఉండగా ముగ్గురు పనిచేస్తున్నారు. స్టాఫ్ నర్సులు 11మంది ఉన్నారు. ఇతర విభాగాల సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నప్పటికి వైద్యులు సరిపడా లేక రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. రేడియోగ్రాఫర్ పోస్టు సైతం ఖాళీగా ఉంది. ఎంపీ, ఎమ్మెల్యే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రత్యేక చొరవ తీసుకుని ఆసుపత్రికి వచ్చే రోగుల కష్టాలు తీర్చాలని వేడుకున్నారు.

మిగతా 2లో




# రోజురోజుకు మితిమీరిపోతున్న ఫీల్‌గుడ్ హోమ్స్ కాలనీవాసుల ఆగడాలు

- ప్రతాప్‌రెడ్డి వెంచర్‌కు వెళ్లేందుకు అడ్డుగా కార్లను నిలుపుతున్న వైనం - ప్రశ్నిస్తే అధికారులకు సైతం బెదిరింపులు
- ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రతాప్‌రెడ్డి వెంచర్‌వాసులు


రోడ్డుకు అడ్డుగా నిలిపిన కారు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 16) : బండ్లగూడ జాగీర మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఫీల్ గుడ్ హోమ్స్‌లో ఉండే కొంత మంది ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని ప్రతాప్‌రెడ్డి వెంచర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పోరేషన్ పరిధిలోని ఫీల్‌గుడ్ హోమ్స్ వారు ప్రతాప్‌రెడ్డి వెంచర్ వైపు వెళ్లకుండా అడ్డు తగులుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం బాధితులు మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లోని ఫీల్‌గుడ్ హోమ్స్‌లో ఉండే కొంత మంది వ్యక్తులు ప్రతాప్‌రెడ్డి వెంచర్‌లోకి వెళ్లకుండా తమ కార్లను అడ్డుగు పెడుతున్నారన్నారు. దీంతో ప్రతాప్‌రెడ్డి వెంచర్‌లోకి వెళ్లేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ విషయాన్ని కార్పోరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫీల్‌గుడ్ హోమ్స్ కాలనీవాసులు అధికారులపై సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికులు ప్రయాణాలు చేయకుండా అడ్డు తగులుతున్నారని అన్నారు. ప్రయాణాలు చేయకుండా కార్లను అడ్డుగా పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై అధికారులను కాలనీవాసులు బేఖాతరు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కార్పోరేషన్ ఉన్నతాధికారులు స్పందించి రోడ్డులో అడ్డంగా పెట్టిన కారును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## కార్యకర్తలకు అండగా : ఎంపీ డీకే అరుణమ్మ



కేశంపేట్ మేజర్ న్యూస్ (జూలై 16): ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంటు లోని కేశంపేట మండలంలో కొత్తపేట గ్రామంలో కేశంపేట మాజీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పసుల నరసింహ యాదవ్ అమ్మ స్వర్గస్తులైన విషయం తెలిసి నరసింహ ని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ డీకే అరుణమ్మ ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కేశంపేట నాయకులు కంచుకోట మహేష్ యుగంధర్ గోపాల్ రెడ్డి నరేందర్ రెడ్డి రాజు నాయక్ కుమారస్వామి చౌడం శ్రీనివాస్ పర్వతాలు శ్రీహరి భక్తవత్సలు రాజశేఖర్ మరి కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి



శంకరపల్లి మేజర్ న్యూస్( జూలై 16) రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రుణమాఫీ అమలు చేయాలని మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బీర్ల సురేష్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.. రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అన్నారు. రైతులకు రుణమాఫీకి సంబంధించిన విధి విధానాలను, జీవో కు సంబంధించి ఇలాంటి శరతులు విధించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే రుణమాఫీకి అర్హులని ప్రభుత్వం చెప్పడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పై ఇలాంటి షరతులు విధించలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## అనుమానాస్పదంగా మహిళమృతి..?

**సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు**



కేశంపేట్, మెజార్ న్యూస్ (జూలై 16): మండలం పరిధిలోని వేముల్ నర్వ గ్రామంలోని శ్రీ వేణు గోపాలస్వామి దేవ స్థానం సమీపంలోని గుట్ట చెట్ల పొదలో ఓ మహిళా అనుమానాస్పద స్థితిలో శవాన్ని స్థానికులు గుర్తించారు. పోలీ సులకు సమాచారం ఇవ్వడంతో సం ఘ టన స్థలానికి పోలీసులు, చేరు కున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పండుగల వేళ కాలనీలో పారిశుద్ధ్యంపై చర్యలు చేపట్టండి

### మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి నాయకుల ఫిర్యాదు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 16):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో మురుగు నీటితో,చెత్తాచెదారాలతో ప్రజలు సతమతమవుతున్నారని, కనీసం పండగల వేళయినా తమ సమస్యలను పట్టించుకోని,పారిశుధ్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జల్ పల్లి బిజెపి,బీజేవైఎం నాయకులు మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డిని కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వాణిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో గల సమస్యలను వివరించారు.రాబోయే బోనాల పండుగకు పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. శ్రీరామ కాలనీలో నాయకులు, కౌన్సిలర్లు ఉన్నా లేనట్టే అన్నారు.కాలనీ వీధులలో రోడ్లపై మురుగునీరు పారుతూ ప్రధాన రహదారులో చెత్త చెదారాలతో దర్శనమిస్తున్నాయన్నారు. కాలనీలలో తమ సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా శ్రీరామ కాలనీలో 17,18,19,20వ వార్డులలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని,నాయకులు ప్రజాప్రతినిధులు తమ స్వార్ధాల కోసమే పని చేస్తున్నారు తప్ప,కాలనీ సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కనీసం అధికారులైన తమ సమస్యలను పట్టించుకోని వచ్చే బోనాల పండుగకు కాలనీలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ బిజెపి వైస్ ప్రెసిడెంట్ ఏ సంతోష్ కుమార్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ ఏ సుమిత్,జి శివకుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జి రవికుమార్, వంశీకృష్ణ, సామియల్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 16) :షాబాద్ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి నేతృత్వంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డినీ కలిసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న సబితరెడ్డి కార్తీక్ రెడ్డికి అండగా నిలుస్తామని వారు ప్రకటించారు.అనంతరం ఆమెకు మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్,దేవేందర్ రెడ్డి,కృష్ణ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శాన్ పాషా, కె.మల్లేష్,దర్శన్, నర్సింలు,రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో వైద్యుల కొరత

***మొదటిపేజీ తరువాయి...*** పేరుకే 50పడకల ఆసుపత్రి

చేవెళ్ల ప్రభుత్వాసుపత్రి భవనం ఇరుకుగా ఉండటంతో రోగులతో పాటు అక్కడ పనిచేసే సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. వాస్తవానికి ఆసుపత్రిలో 50పడకల సామర్థ్యం ఉండాలి. అయితే కొన్నేళులగా 30పడకలతో నెట్టుకొస్తున్నారు. ఇన్ పేషెంట్ల కోసం మూడు వార్డులుండగా ఒక వార్డును డయాలసిస్ కేంద్రం కోసం కేటాయించారు. మిగిలిన రెండు వార్డులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బయటి రోగులను పరీక్షించడానికి ప్రత్యేకంగా గదులు లేకపోవడంతో వారు తమ ఆరోగ్య సమస్యలను చెప్పుకోవడానికి తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఇంజెక్షన్ చేయడానికి పురుషులు, మహిళలకు చిన్నపాటి గది ఒక్కటే ఉండటం సమస్యగా మారింది.

100 పడకల ఆసుపత్రి నిర్మించాలి

చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలి. గత ప్రభుత్వంలో వంద పడకల ఆసుపత్రి మంజూరు చేసి రూ.17కోట్లు విడుదల అయ్యాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వయంగా వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొర తీసుకుని చేవెళ్ల ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దితే నియోజకవర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. నిత్యం ఆసుపత్రిలో వైద్యుల సంఖ్య పెరిగి పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని పలువురు భావిస్తున్నారు.

వైద్యుల కొరత తీరిస్తేనే రోగులకు ప్రయోజనం
–సోమశేఖర్ ఇంచార్జీ సూపరిండెంట్

చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. ప్రస్తుతం తగినంత మంది వైద్యులు లేకపోయినా రోగులకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలందిస్తున్నాం. ఖాళీలను భర్తీ చేస్తే మరింత మెరుగైన వైద్య సేవలందించడానికి అవకాశం ఉంటుంది. అలాగే ప్రస్తుతం ఉన్న భవనం ఏ మాత్రం సరిపోవడం లేదు. అదనపు గదులు నిర్మించాల్సిన అవసరం ఉంది. సిబ్బంది కొరత, సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

## వన మహోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి

### మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 16) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వన మహోత్సవం కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. అందులో భాగంగా కార్పోరేషన్‌లోని 22 డివిజన్లలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వన మహోత్సవం కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందనను ఆశిస్తున్నామన్నారు. వారి భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని వెల్లడించారు. మొక్కలు నాటి వాటి సంరక్షించడం ఎంతో మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమిషనర్ బీ.శరత్‌చంద్ర, స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి కుటుంబీకులను పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





శంకరపల్లి మేజర్ న్యూస్( జులై 16) ఇటీవలే మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు పెంటయ్య కుటుంబాన్ని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. పెంటయ్య మూడు రోజుల క్రితం గుండె పోటుతో మృతిచెందాడు. కాగా మంగళవారం రోజున మాజీ మంత్రి సబితా రెడ్డి కొండకల్ గ్రామానికి వెళ్లి ఆయన భార్య శోభమ్మతో పాటుగా కుమారులు మరియు కూతుళ్లను పరామర్శించారు. పెంటయ్య కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇలాంటివి వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారాయణ, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్పలి మండలానికి ఇండస్ట్రీరియల్ పార్క్


హాజరైన ప్రజలు

**మొదటిపేజీ తరువాయి...**

మండలంలోని 50 వైల నిరుద్యోగులున్నారనీ ఘణాపూరంలో ప్రైవేట్ కంపనీ అయిన నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాలను నేను మా నాయకులు,కార్యకర్తల ద్వారా ప్రతి గడపకు అందేలా చూస్తామనీ ప్రసాద్‌కుమార్ తెలిపారు.రైతులు అప్పుల ఊభిలో ఉండకూడదనీ సి.ఎం ఆగస్టు నెల లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామనీ తెలిపారనీ రైతులు ఎవ్వరు అధైర్య పడకూడదనీ ప్రసాద్‌కుమార్ హామి ఇచ్చారు.ఆగస్టు అయిన తర్వాత ఆరుగ్యారంటీలను ఒక్కోటిగా నెరవేరుస్తామనీ మహిళకు ఈపథకాలు ఎంతో ఊరటను ఇస్తాయనీ ఆయన అన్నారు.50 మంది లబ్ధీ దారులకు కళ్యాణలక్ష్మీ,షాధిముభారక్ చెక్కులు,21 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అంద జేశారు.ఆగష్టు తర్వాత కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం కూడ అందిస్తామనీ ప్రసాద్‌కుమార్ తెలిపారు.ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి,రవిందర్,ఖలీమొద్దీన్,రామేశ్వర్,సుభాష్‌యాదవ్,ప్రవీణ్ రెడ్డి,ఫస్సీ, తదితరులు ప్రసంగించారు,కార్యక్రమంలో నాయకులు జి.రాములు యాదవ్, ఎం.స్వప్నసురేశ్,అశోక్‌రెడ్డి,సంజీవరెడ్డి తదితరులు పాల్గోన్నారు.అధికారులు తహాశిల్దార్,గణేష్,ఎంపిడిఓ,రాజమల్లయ్య,ఆర్,ఐలు దశరత్,మాధవరెడ్డిలు,డియ.స్పీ శ్రీనివాస్‌రెడ్డి,సిఐ ఆంజనేయులు,యస్.ఐ సురేవ్‌లు బందోబస్తు నిర్వహించారు.

# బంటారం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్‌గడ్డం ప్రసాద్‌కుమార్

బంట్వారం, మేజర్‌న్యూస్ (జులై 16): బంటారం మండల కేంద్రంలో బుధవారం రైతు వేదిక వద్ద మండల పరిధిలోని ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ హాజరై పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేయడానికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని అందులో భాగంగానే వచ్చే నెల ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గానికి 2000 నుంచి 3000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడానికి సాయి శక్తుల కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ముందుగా నియోజకవర్గానికి 500 కోట్లతో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలోని 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 46, 5,336 రూపాయలు అందజేశారు. 36 చెక్కులు కల్యాణ లక్ష్మి10 షాది ముబారక్ చెక్కులు మహిళల చేతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, వ్యవసాయ అధికారి సంధ్య, సుశీల్ కుమార్ సిందే, ఎంపీ ఓ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, మాజీ ఎంపీపీ ప్రభాకర్, మాజీ జడ్పిటిసి సంతోషరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రొంపల్లి తలారి వెంకటేశం వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, రంగారెడ్డి, రొంపల్లి మాజీ సర్పంచులు కోట సంగమేశ్వర్ రాధాకృష్ణ గౌడ్ బంటారం సర్పంచ్ శ్రీనివాస్ పురుషోత్తం రెడ్డి,యాదగిరి, సిద్ధి రాములు,శాఖం రాములు నర్సింలు, నరసింహులు , తదితర గ్రామాల ప్రజలు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైనారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**● గ్రామాల్లో సీసీ కెమెరాలు అవసరం ● సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**● పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ● ఎస్సై స్రవంతి**

కోటపల్లి మేజర్ న్యూస్ జూలై 16: వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు, యువకులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎస్సై స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై స్రవంతి మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలు వినియోగించడం వల్ల జరిగే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, రోడ్డు భద్రత నిబంధనలు, పోలీసు చట్టాలపై, సి ఇఐర్ ( దొంగతనం జరిగితే ఫోన్ లో రికవరీ ) తదితర విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు కాల్ చేసి మీకు లాటరీలు తగిలినాయి, మీకు లోన్స్ ఇస్తామని తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు వస్తాయని ఇలా అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని, అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని ఎవరైతే గుట్కాలు గంజాయి అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలుపాలని సూచించారు. వాహనదారులు రోడ్లపై వెళ్లినప్పుడు పరిమిత వేగంలో వెళ్లాలని తప్పకుండా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని గుర్తు చేశారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు పట్ల అనుమానం ఉన్న వెంటనే పోలీసు వారి డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామాలలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఉన్నట్లయితే గ్రామంలో దొంగతనాలు జరగవని అన్నారు. అంతర్గత శాంతిభద్రతల పరిరక్షణలో చట్టాలను అమలుపరచుటలో పోలీసుల పాత్ర ముఖ్యముగా మూఢనమ్మకాలపై, రోడ్డు యాక్సిడెంట్లు, బాల్యవివాహాలపై, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుట నిత్యజీవితంలో పాటించాల్సిన నియమావళి మద్యం, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితంపై పడే దుష్పరిణామాలపై సుస్థిరమైన సమాజ నిర్మాణంలో ప్రజల పాత్ర పై తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల పౌరుల బాధ్యత మూఢనమ్మకాలు నమ్మకూడదు అనే అంశాలపై కళాబృందం సభ్యులు పాట ఆటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్నాసాగర్ గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, కళాబృందం సభ్యులు, 500 మంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ స్రవంతి


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అన్న గ్రామ ప్రజలు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**● మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి**


గ్రామస్తులతో మాట్లాడుతున్న అనితారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 16): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి తెలిపారు. మంగళవారం నేదునూరు, బాచుపల్లి గ్రామాలలో పర్యటించి గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని, 2 రెండు లక్షల రూపాయల రైతు ఋణ మాఫీ చేపడుతుందిని ఈసందర్భంగా తెలిపారు. అనంతరం బాచుపల్లి గ్రామ నాయకుడు ఈటమోని బాలమల్లేష్ మాతృమూర్తి కొన్ని రోజుల క్రితం పరమపదించారన్న విషయం తెలుసుకున్న అనితారెడ్డి మల్లేష్ మాతృ మూర్తి చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి కప్పాటి పాండు రంగారెడ్డి, మండల నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, కోర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, గ్రామశాఖ అధ్యక్షుడు చెవులపల్లి కృష్ణ, యుగేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


సీఎం మీటింగ్ పాల్గొన్న కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై16):సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం నగరంలోని ప్రజా భవన్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.

# పాత తాండూరులో రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో లొల్లిలొల్లి

**● అభిప్రాయ సేకరణలో వివాదం**


అభిప్రాయ సేకరణలో లొల్లి దృశ్యం.

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 16): వికారాబాద్ జిల్లా తాండూరులోని పాత తాండూరు మార్గంలో చేపట్టిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో లొల్లిలొల్లి జరుగుతుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినప్పటి నుండి రకరకాల అడ్డంకులు వస్తున్నాయి. ఎన్ని అడ్డంకులు వచ్చిన రైల్వే అధికారులు పనులకు శ్రీకారం చుట్టారు.రకరకాల అడ్డంకుల నేపత్యంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు,అధికారులు కలసి ప్రజా అభిప్రాయ సేకరణకు మంగళవారం నాడు శ్రీకారం చుట్టారు.ఈ అభిప్రాయ సేకరణలో లొల్లిలొల్లి జరిగింది.ఈ బ్రిడ్జి నిర్మాణంతో కొందరు ఇష్టపడగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణంతో కొందరి ఇల్లు, స్థలాలు కోల్పోగా వారు వ్యతిరేకం వ్యక్తం చేయగా, ఈ ప్రాంతం కు మేలు జరుగుతుంది అని మరికొందరు అంటున్నారు. దీంతో ఈ అభిప్రాయ సేకరణలో లొల్లి లొల్లి జరిగింది.బ్రిడ్జి నిర్మాణంలో పొడువును,వెడల్పును తగ్గించాలి అని పలువురు కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పనులను ఆపే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.ఇల్లు,స్థలాలు కోల్పోయిన వారికీ ప్రభుత్వం నష్ట పరిహారం ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,ఆ వార్డు కౌన్సిలర్ శోబారాణి,నేతలు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రాహుఫ్, తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేని ప్రోటోకాల్ ఇప్పుడెందుకు వచ్చింది

★మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి

★విలేఖరుల సమావేశంలో వెల్లడించిన కాంగ్రెస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 16):ప్రోటోకాల్ గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గు చేటని మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డిలు విమర్శించారు. సోమవారం నియోజకవర్గంలోని ఖిల్లా మైసమ్మ దేవాలయం బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మహేశ్వరం శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రోటోకాల్ విషయంపై చేసిన రాద్ధాంతంపై మంగళవారం కందుకూరు మండలంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నుండి మొదలు కొని మంత్రులు, ఎమ్మెల్యేలు ఏనాడు ప్రోటోకాల్ పాటించలేదని, ముఖ్యమంత్రి మనుమడు అధికార కార్యక్రమంలో పాల్గొని ప్రోటోకాల్‌ను విస్మరించారని ఆరోపించారు. మంత్రులు, ఏమ్మెల్యేల కుమారులు, కూతుళ్ళు అధికార కార్యక్రమంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల విలువలను తగ్గించారని అన్నారు. వార్డు సభ్యులు కాని నాయకులను వేదికలపై కూర్చోబెట్టిన సంఘటన అనేక ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేని ప్రోటోకాల్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు కనబడుతుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలలో ఉనికి కోల్పోతుందనే భయంతో కాంగ్రెస్‌పై బురదజల్లుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణ నాయక్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు పల్స మహేష్ గౌడ్, గంగుల ప్రభాకర్‌రెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, డిల్లి శ్రీధర్ ముదిరాజ్, సయ్యద్ అజీజ్, అందుగుల సత్యనారాయణ, సరికొండపాండు, కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, వరికుప్పల బాబు, మూల హన్మంత్‌రెడ్డి, సరికొండ జగన్, బొమ్మకూరి ప్రశాంత్ కుమార్, ఎగ్గిడి జగదీష్, గాదె కుమార్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(జులై 16)ః మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల శ్రీకాంత్, యువ నాయకులు తిరుపతి, అరుణ్‌ల పుట్టిన రోజు సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని కౌన్సిల్ అంతర్గత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులుగా కౌన్సిలర్లు వసంత్‌రావ్ చౌహన్, ఆలస్యం నవీన్‌కుమార్ విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరి ఏకాభిప్రాయంతో రాబోయే 20వ తేది శనివారం మణికొండలోని పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరపడానికి నిర్ణయించారు. ముఖ్యఅతిధిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్, యువ నాయకులు కార్తిక్‌రెడ్డి పాల్గొని మార్గదర్శనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మయ్య రావు, సంఘం శ్రీకాంత్, సయ్యద్ రఫిక్, లతాగౌడ్, సురేఖ, దిలీప్, భానుచందర్, ఎం.శ్రీనివాస్, హుస్సేన్, మహేష్ యాదవ్, శివ కుమార్, గట్టు చంద్రశేఖర్ గౌడ్, సంఘం ప్రశాంత్, నితిష్, సంతోష్, శ్రీకర్, ఆదర్శ, మనోజ్, అరుణ్, అనిల్, రేవంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేషన్ మేయర్

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మృతికి సంతాపం తెలిపిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్పేట్ నుండి రాజీవ్ గృహ కల్ప వరకు మారుతి నగర్ కాలనిలో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి.అనంతరం ఆమె మాట్లాడుతూ... తర్వగతిన పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అల్మాస్గూడ ప్రాంతంలో గల జయశంకర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బోయపల్లి జయమ్మ మరణించడంతో వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక



సహాయాన్ని అందజేశారు. ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్,ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈ వినీల్ గౌడ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, నవార మల్లారెడ్డి,జాజీర్ల తిరుమలేష్, గట్టు బాలకృష్ణ కాలనీవాసులు, కుటుంబ సభ్యులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండేళ్లు దాటిన పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలి

–అమ్మమాట అంగన్‌వాడీ బాట



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 16) ః చేవెళ్ల ఐసీడీఎస్ పరిధిలో మంగళవారం సీడీపీఓ శోభారాణి ఆధ్వర్యంలో చేవెళ్లలోని అంగన్‌వాడీ 1,2 కేంద్రాల్లో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా సీడీపీఓ శోభారాణి మాట్లాడుతూ.... రెండేళ్లు దాటిన పిల్లలను గుర్తించాలని, ఇంటింటికి తిరిగి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చంటిపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందే సేవల గురించి వివరించాలన్నారు. కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయించాలన్నారు. బాలింతలు, గర్భిణీలు, చిన్నపిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఉమారాణి, ప్రవీణ, తల్లులు, పిల్లలు ఉన్నారు.

# తెల్లరేషన్‌కార్డుతో నిమిత్తం లేకుండ రైతు రుణమాఫీ

– కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం శ్రీను



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 16): తెల్లరేషన్ కార్డు రైతు రుణమాఫీకి ప్రామాణికం కాదని, రేషన్‌కార్డుతో నిమిత్తం లేకుండ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి రైతుకు ఆగస్టు 15 నాటికల్లా 2లక్షల రూపాయల రుణమాఫీ చేసితీరుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం శ్రీను అన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు గాజుల శ్రీనివాస్, అవ్వారి శివలింగంలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో అప్పు ఉన్న ఏ ఒక్క రైతుకు అన్యాయం జరుగకుండ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. తెల్లరేషన్‌కార్డు లేకపోయినా బ్యాంకులో అప్పు వుంటే 2లక్షల రూపాయల వరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ఇది రైతుల పక్షపాత ప్రభుత్వమని అప్పం శ్రీను పేర్కొన్నారు. రైతులను రాజులుగా చేయాలన్న తపనతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి ప్రతిఒక్కరు తోడ్పాటునందించాలని ఆయన కోరారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు పదేండ్ల పాలనలో రైతులకు రుణమాఫి చేయకుండ కాలయాపన చేయగా నేడు ఆ పార్టీల నాయకులు నీతులు చెప్పడం సరికాదని, ప్రజలు వారి మాటలు నమ్మేస్థితిలో లేరన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి గురై పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటుకూడ దక్కించుకోలేని బిఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికి గురువింద నీతులు మానకపోవడం చిగ్గుచేటని అప్పం శ్రీను విమర్శించారు. బిఆర్ఎస్ నుండి పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రజాపాలనలకు ఆకర్షితులై స్వచ్చందంగా కాంగ్రెస్‌లో చేరుతుండడాన్ని జీర్ణించుకోలేక ఆ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నట్లు మండిపడ్డారు. బిఆర్ఎస్ ఏకపక్ష విధానాలకు విసుగుచెంది వారి వారి నియోజకవర్గాల అభివృద్ధి కొరకే పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తు ఊరుకునేది లేదని, వారికి స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి

డెంగ్యూ వ్యాధి సోకిన వారిని పరామర్శించిన కమిషనర్ వాణి రెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 16):జల్ పల్లి ప్రజలందరూ డెంగ్యూ వ్యాధి పట్ల జాగ్రత్త వహించి, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి సూచించారు.జల్ పల్లి మున్సిపల్ పరిధిలో గల న్యూ బాబానగర్ ఒకటో నెంబర్ గల్లీలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిందనే సమాచారం రావడంతో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి మంగళవారం వారి ఇంటిని సందర్శించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశీలన చేయగా వారు వాడే నీటిలో లార్వా యొక్క మూలాలు ఉన్నట్టుగా గమనించారు.ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి పట్ల ఇంట్లో వారికి అక్కడ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి, ఈ విషయాన్ని హెల్త్ అసిస్టెంట్ అధికారులకు తెలిపారు. అనంతరంకమిషనర్ మాట్లాడుతూ.డెంగ్యూ వ్యాధి పట్ల జల్ పల్లి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారం,వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ స్టాఫ్, స్థానిక వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 16) : మండల పరిదిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కల్వకోలు భాస్కరయ్య మృతి చెందాడు. భాస్కరయ్య మృతి విషయాన్ని ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3వేల రూపాయలు ఆర్థిక సహాయము అందజేశారు. అదేవిధంగా తలకొండపల్లి మండల పరిషత్ అధ్యాక్షురాలు తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్ బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా 2వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. బాదిత కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని ట్రస్టు సభ్యులు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, మోహన్ రెడ్డి, మీసాల మధు, పసుల మల్లేష్, పబ్బతి మల్లేష్, మీసాల మహేష్, లక్ష్మయ్య, మల్లయ్య, పెంటయ్య ,శ్రీను, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్ డిమాండ్ ● ఘటనపై విద్యాశాఖ అధికారులు మౌనం వీడాలి ● పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి




మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 16)ః బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్,రాథోడ్ సంతోష్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎంతో నమ్మకంగా పాఠశాలకు విద్యార్థినీలను పంపిస్తే చదువు చెప్పవలసిన ఉపాధ్యాయుడు లైంగిక దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులకు న్యాయం చేయాలి, చిన్నారిపై లైంగిక దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అన్నారు. కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాలపై సమగ్ర విచారణ జరిపించి యజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అమ్మాయిలపై జరుగుతున్న వేధింపులపై అధికారులు నిరంతరం పాఠశాలను పర్యవేక్షణ చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. డ్రగ్స్,మందు మత్తులో ఉంటూ చిన్న పెద్ద తేడా లేకుండా చిన్న పాప నుండి వృద్దుల దాకా లైంగిక దాడులు విపరీతంగా జరుగుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని మహిళలకు, అమ్మాయిలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఒకటో తరగతి చిన్నారిపై లైంగిక దాడి ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరం. ఘటనకు కారణమైన కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని,దీనికి పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాలని, పాఠశాలలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ,నితీష్,రమణ,ప్రశాంత్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ కుట్ర పూరిత విమర్శలు నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారు

● యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణంరాజు, రెడ్డి శ్రీనివాస్



విలేకరులతో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 16: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు, కేటీఆర్ కుట్ర పూరిత విమర్శలకు పాల్పడుతున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వారు కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు నెలల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి 35 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం డీఎస్సీ, గ్రూపు-2, గ్రూపు-3 పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులకు మేలు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కుట్ర పూరితంగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కుట్రలను నిరుద్యోగ యువత గ్రహించి నిరుద్యోగ యువత బాగు కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, భీమారాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, ఓంప్రకాశ్, అశ్వాఖ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సతీష్




అవగాహన కల్పిస్తున్న బ్యాంకు మేనేజర్ సతీష్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 16)ఃతెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సతీష్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులతో ఆర్థిక అక్షరాస్యత,సైబర్ నేరాలు, ఇన్సూరెన్స్, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్ లైన్ బ్యాంకింగ్, సైబర్ క్రైం నేరాల వల్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని, బ్యాంకుల పేరు చెప్పి ఫోన్లో మీ వివరాలు అడిగితే అవి మోసపూరితమైనదని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పి ప్రొవైడర్ శ్వేత, మాజీ వార్డు సభ్యుడు మోత్కూరు వెంకటేష్,వివోఏ మహేశ్వరి,భాగ్యమ్మ, శ్రావణి, లావణ్య, మల్లేశ్వరి,మమత, మయూరి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

● కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్ర ప్రకాష్, సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకన్న



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 16)ఃడెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్ర ప్రకాష్, సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకన్న అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామానికి చెందిన ఓ యువతీకి డెంగ్యూ రావడంతో వైద్య బృందం పుట్టపహాడ్ కు చేరుకొని గ్రామంలో జ్వరంతో ఉన్న వారి యొక్క రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంటి ఆవరణలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మనీష్, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, ఏఎన్ఎం వెంకటమ్మ, ఆశకార్యకర్తలు రాధిక, రాజేశ్వరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్
● లబ్ధిదారునికి చెక్కు అందిస్తున్న పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్



లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న నర్సింగ్ నాయక్ తదితరులు.

కోటపల్లి,మేజర్‌న్యూస్ (జూలై 16):ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ తో కలిసి తోటపల్లి మండలం ఎన్నారం గ్రామానికి చెందిన మొల్ల రిజ్వానా బేగం కు రూ .18,500/- సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పటోళ్ల వెంకట్ రామ్ రెడ్డి, కోట్ పల్లి మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ సర్పంచ్ మందుల శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ పటోళ్ల వీణ నర్సింహా రెడ్డి, గ్రామం అధ్యక్షులు బోయిని అంజయ్య, సలహదారులు కావాలి అనంత్తయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామం అధ్యక్షులు నయీమ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎం వీరేందర్ రెడ్డి, కే నాగిరెడ్డి, సి అంజిరెడ్డి, ఆకుల బాబా, ఇందూర్ అశోక్, యువ నాయకులు జడల గోవర్ధన్, బేగరి అనంత్రరామ్, బేగరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి అభివృద్ధికి సహకరించండి

● తాండూరు ఎమ్మెల్యేను వేడుకున్న మాజీ ఉప సర్పంచ్ సంగయ్య స్వామి



కోటపల్లి అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రాలను అందిస్తున్న సంగయ్య తదితరులు

కోటపల్లి, మేజర్‌న్యూస్( జూలై 16):కోటపల్లిని అభివృద్ధి పరిచేందుకు సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కోటపల్లి మాజీ ఉప సర్పంచ్ సంగయ్య స్వామి వేడుకున్నారు. కోటపల్లి కొత్త మండలానికి జెడ్పి చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి జెడ్పి ఛాంబర్ ను మంజూరు చేసి నిధులు సరిపోక మద్యంతరంగా చిన్న చాంబర్ ను నిధులు కేటాయించి పూర్తి చేసేందుకు సహకరించాలని, అలాగే ఏడు కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ ను ఇవ్వడం జరిగిందని అది కూడా నిధులు సరిపోక మధ్యంతరంగా నిలిచిపోయాయని, కోటపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ భవనం కూడా మభ్యంతరంగా నిలిచిపోయిందని, వీటితోపాటు హనుమాన్ మందిర కమిటీ హాల్ మంజూరు తోపాటు గ్రామంలో రెండు మంచినీటి బోర్లు కావాలని కోరుతూ హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జి.నర్సిములు జి సమ్మయ్య ఎండీ సీరాజ్, యు.యాదయ్య కె.వెంకటయ్య, ఎం వెంకటెష్, జి.బాబు పటేల్, రాజశేఖర్, ఎండీ.సమద్, సి.బాలరాజ్, ఎండీ అయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా టి.సురేశ్



కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు టి.సురేశ్

మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై16)మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా తుమ్మల సురేశ్‌ను స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ నయమిస్తు నియామక పత్రాన్ని స్వయంగా అందజేశారు. అంతకు ముందున్న యు.రవిందర్‌ను వికారాబాద్ జిల్లా ఉపాధ్యాక్షునిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవిందర్,టి.సురేశ్‌లు మాట్లాడుతూ తమ పై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయ కుండా స్థానిక సంస్థల లో తమ సత్తా చాటి నియేజకవర్గంలో,ఇటు మర్పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిపిస్తామనీ వారు తెలిపారు.

సూర్య
బుధవారం
17 జూలై 2024

# సీఎంకి, వ్యవసాయ శాఖ మంత్రికీ మధ్య సమన్వయం లేని... కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతుల రుణమాఫీ రేషన్ కార్డులు ఉన్నవారికి అని చెప్పడం రైతులను మోసం చేయడమే...

## భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): వ్యవసాయ శాఖ మంత్రి రేషన్ కార్డు లేని వారికి కూడా రుణమాఫీ అమలు చేస్తామని చెప్పడం, ముఖ్యమంత్రి రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ చేస్తామని చెప్పడం ఇద్దరి మధ్యన సమన్వయం లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతుందని సీనియర్ భారతీయ జనతా పార్టీ మాజీ సింగిల్ విండోస్ చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు.రైతుల రుణమాఫీ రేషన్ కార్డులు ఉన్న వారికే వర్తింప చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం రైతులను మోసం చేయడమేనని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన శంకర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం నాడు ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.... ప్రభుత్వం రుణమాఫీకి రేషన్ కార్డులు కావాలి అని అడగడం రైతులను మోసం చేయడమేనని ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల తరువాత మోసపూరిత ఉత్తర్వు విడుదల చేయడం దురదృష్టకరమని కోలన్ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుందని భారత రాష్ట్ర సమితి రుణమాఫీ విడతల వారీగా చేసింది మేము ఏకకాలంలో చేస్తామని, అధికారంలోకి వచ్చిన నెలలోగా చేస్తామని అధికారంలోకి రాకముందు చెప్పిన ముఖ్యమంత్రి గత ఏడు నెలలుగా కాలయాపన చేస్తూ ఇప్పుడు రైతు నోట్లో మట్టి కొట్టారని అన్నారు. రైతులకు సరైన ఆసరా దొరకక పొలం పనులన్నీ అయిపోయిన తరువాత ఇప్పుడు రుణమాఫీ అని అది కూడా రేషన్ కార్డు ఉంటేనే అని అనడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి రేషన్ కార్డు లేని వారికి కూడా రుణమాఫీ అమలు చేస్తామని చెప్పడం ముఖ్యమంత్రి రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ చేస్తామని చెప్పడం ఇద్దరి మధ్యన సమన్వయం లేకపోవడం వీరు ప్రభుత్వాన్ని ఎలా నడిపిస్తారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని తక్షణమే రుణమాఫీని అందరి రైతులకు వర్తింపజేసి రేషన్ కార్డు ఇతర నిబంధనలు అమలు చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమానికి పిలుపు ఇవ్వవలసి వస్తుందని ప్రభుత్వం రెండు నాలుకల ధోరణిని విస్మరించాలని శంకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ రవీందర్ గౌడ్, అనిల్ కుమార్, బాలరాజ్, ఇబ్రహీం రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పరిహారం అందించి న్యాయం చేస్తాం : కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి





కందుకూరు, మేజర్ న్యూస్ ( జూలై 16): రైతులు ప్రభుత్వానికి అందించిన భూములకు నష్ట పరిహారం అందించి న్యాయం చేస్తుందని ధరణి కమిటి సభ్యులు, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూ వావిళ్లకుంట తండా సమీపంలో 112,113,114,118,119 సర్వే న ంబర్‌లలోని రైతులతో భూ సేకరణ విషయంపై మంగళవార కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహరెడ్డి, ఆర్డీవో సూరజ్ కుమార్, తాహసీల్దార్ కె.గోపాల్‌లు రైతులతో అభిప్రాయ సేక రణ విషయంపై చర్చించారు. ఈసందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ...ప్రాంతం అభివృద్ధి సాధించాలంటే మౌళిక వసతుల కల్పించడానికి రైతుల సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రాంతానికి ప్రాజెక్ట్ రావాలన్నా రైతన్నలు తమ భూములను ప్రభుత్వానికి ఇవ్వడంతో సాధ్యం అవుతుందని అన్నారు. ప్రభుత్వం ఫార్మా రద్దు చేసిందని, ఆ స్థానంలో ఐటి, మెడికల్, విద్యా, ఉపాధి అవకాశాలున్న ప్రాజెక్టులను ప్రభుత్వం ఏర్పాటుకు సిద్దంగా ఉందని కోదండరెడ్డి తెలిపారు. ఏ ఒక్క రైతు నష్ట పోకుండా పరిహారం అందించి న్యాయం చేస్తామన్నారు. ఐటి శాఖమంత్రి శ్రీధర్ బాబు ద్వారా రైతుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని రైతులకు వివరించారు. అనంతరం ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, రైతులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన అభయహస్తం హామీలను అమలు చేయాలి

## ముదిరాజ్ కార్పొరేషన్‌కు వెయ్యి కోట్లు నిధులు మంజూరు చేయాలి

## ముదిరాజులను బీసీ డీ నుండి బిసి ఏ లోకి మార్చాలి

## ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరిముదిరాజ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 16) : రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన అభయ హస్తం హామిలను అమలు చేయాలని ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏలోకి వెంటనే మార్చి జీవో ఎంఎస్ నెంబర్15 తేదీ 19/ 2/2009 వెంటనే అమలు చేయాలని, తలకొండపల్లి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజులు, మత్స్యకార సొసైటీల అధ్యక్షులతో కలిసి తాసిల్దార్ రంగారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యాక్షులు బోల్ల యాదగిరి మాట్లాడుతూ.... ముదిరాజులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలను మంజూరు చేయాలని కోరారు. గ్రామాలలో ఉన్న చెరువులో, కుంటలపై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాలలో 75% సబ్సిడీతో వెయ్యి కోట్లను వచ్చే బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల వయసు నిండిన ముదిరాజ్ మత్స్య కారులకు ఆసరా పింఛన్ అందజేయాలని వారు కోరారు. వెనుకబడిన ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రత్యేక గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయాలని, వందశాతం ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టాలని, లేదా చేప పిల్లల కొనుగోలు ధరకు సమానమైన నగదును సొసైటీలకు అందజేయాలని తెలిపారు. రాజకీయ రంగంలో ముదిరాజ్ ప్రాధాన్యత పెంపొందించడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, శాసనమండలిలో మూడు స్థానాలు, రాజ్యసభలో ఒక స్థానం, 10% కార్పోరేషన్లలో ముదిరాజులను చైర్మన్‌లుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్జల్ మత్స్య పారిశ్రామిక సొసైటీ చైర్మన్ బాలకృష్ణయ్య ముదిరాజ్, చంద్రధన గ్రామ మత్స పారిశ్రామిక సొసైటీ చైర్మన్ యాదగిరి ముదిరాజ్, వెంకట్రావుపేట అధ్యక్షుడు చప్పిడి తిరుపతయ్య ముదిరాజ్, చీపునుంతల సొసైటీ చైర్మన్ యాదయ్య ముదిరాజ్, పడకల్ గ్రామ సొసైటీ చైర్మన్ శేఖర్ ముదిరాజ్, గట్టు ఇప్పలపల్లి సొసైటీ చైర్మన్ కోలరమేష్ ముదిరాజ్, అంతారం చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, మెదక్ పల్లి శ్రీకాంత్ ముదిరాజ్, శివానంద్ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, బోల శివ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న కందుకూరు తైబజార్ వేలం పాట



వారాంతపు సంత పోటో (ఫైల్)

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 16): కందుకూరు మండల కేంద్రంలో వారాంతపు సంతకు సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను ఈ నెల 19 శుక్రవారం రోజున కందుకూరు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉదయం 10:30 గంటలకు తైబజార్ వేలంపాట ప్రత్యేక అధికారి బి.సరిత అధ్యక్షతన నిర్వహించనున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శి వి.సురే ందర్‌గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తైబజార్ వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా 10 వేల రూపాయలు చెల్లించాలని, వేలం పాటు దక్కించుకున్నవారు 3 రోజులలో 50 శాతం డబ్బులు చెల్లించాలని తెలిపారు.మిగతా 50 శాతం డిసెంబర్ నెలాఖరు నాటికి చెల్లిస్తామని అగ్రిమెంట్ చేసుకుని శూరిటిని ఇస్తు గ్రామ పంచాయతీకి చెల్లించాలని పేర్కొన్నారు. అలా చెల్లించని యెడల వేలం పాట రద్దు చేసి రెండవ వేలం పాట పాటదారునికి అప్పగించడం జరుగుతుందని, డబ్బులు తిరిగి ఇవ్వబడవని తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు వేలం పాటలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రెండవ రోజు కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 16): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేపట్టారు. ధర్నాలో భాగంగా రెండవ రోజు మంగళవారం మండల సీఐటీయు మండల కన్వీనర్ బట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఒంటికాలుపై నిలుచుని నిరసన చే పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి సరైనది కాది, కార్మికుల న్యామైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డబ్బులు చెల్లించాలని, ప్రధానోపాధ్యాయులు,రాజకీయ నాయకులు, డ్వాక్రా సంఘాల వేదింపులు అరికట్టాలని కోరారు.సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తెలపిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీను, ప్రభావతి, శంకరమమ్మ, అలివేలు, భాగ్యమ్మ, జంగమ్మ, అశ్విని, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# పట్టేదార్ పాస్ బుక్కుల ఆధారంగానే రైతుల పంట రుణాల మాఫీ

– డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 16): రైతుల పంట రుణాలు మాఫీ విషయంలో అనుమానాలు అపోహలకు తావు లేదని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌కమిటి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు అన్నారు. అర్హులైన రైతులందరికి రెండు లక్షల రూపాయల పంట రుణాలను ఏక కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలుపోనున్నారని వారు పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గూడూరు శ్రీనివాస్ రెడ్డి, యాట నర్సింహ్మముదిరాజ్‌లు మాట్లాడుతూ రైతుల పట్టాదారు పాసుపుస్తకాల ఆధారంగానే ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని తెలిపారు. పంట రుణాల మాఫీకి రేషన్‌కార్డు నిబంధన ఏమిలేదని కేవలం రైతు కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టడం జరిగిందని వారు స్పష్టం చేశారు. విపక్షాలు రాజకీయ లబ్ధికోసం రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి మాటలు నమ్మి అన్నదాతలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈనెల 18వ తేదీ నుంచి రుణమాఫీ అమలు ప్రారంభమై ఆగస్టు 15 నాటికి పూర్తవుతుందని వారు చెప్పారు. రుణమాఫీ సొమ్మును రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మముదిరాజ్‌లు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగం అభివృద్ధికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రుణమాఫీ ప్రక్రియ పూర్తికాగానే రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతలకు ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తుందని వారు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలు, ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని విపక్షాలు కుట్ర రాజకీయాలు సాగిస్తున్నాయని వారు మండిపడ్డారు.ఈ మేరకు మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాలతో పాటు కాంగ్రెస్ నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, జాంగిర్‌అలీ, కృష్ణ తదితరులు ఉన్నారు.

సూర్య


# వానోస్తే ఆస్పత్రి సుస్తీ...


మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.

● శిథిలావస్థకు చేరిన నవాబుపేట్ ప్రభుత్వ ఆసుపత్రి ● బయటకు రంగుల భవనం..లోపలంతా వర్షార్పణం ● గొనె సంచులు..బకెట్లు..చెత్త డబ్బాలు పెట్టి వైద్యమందిస్తున్న పరిస్థితి ● భయం భయంతో గడుపుతూ వైద్యమందిస్తున్న వైద్యులు ● నూతన ఆసుపత్రి భవన మంజూరు కోసం ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ చూపాలి ● విజ్ఞప్తి చేస్తున్న నవాబ్ పేట్ మండల ప్రజలు

నవాబుపేట్,మేజర్‌న్యూస్(జూలై 16)ఃమేడిపండు చూడు మేలిమై ఉండు పొట్ట విప్పి చూడు పురుగులుండు అనే నానుండి నవాబుపేట మండల కేంద్రంలోని సర్కారు దవఖానకు చక్కటి ఉదాహరణ.బయటకు మాత్రం నూతన రంగులతో మెరుపుల దిద్దిరే తప్ప..గత కొన్ని ఏళ్లుగా ఆస్పత్రి లోపల వర్షం పడితే లోపల ఊరుస్తన్నటువంటి సమస్యను ప్రజాప్రతినిధులు,పై స్థాయి అధికారులు పరిష్కరించడంలో విఫలమయ్యారనే చెప్పవచ్చు.అందుకే ఈ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి పైన పటారం లోన లొటారం అనే విధంగా దర్శనమిస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్కారు దవఖానాల దశదిశా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. అందుకు నిదర్శనం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి.గత దశాబ్ద కాలంగా అభివృద్ధికి నోచుకోవడం లేదు.నాటి నుంచి నేటి వరకు పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూ శిథిలావస్థకు చేరుకుంది.ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆదివారం కురిసిన భారీ వర్షానికి భవనం కురవడంతో ఆసుపత్రి గదులని పూర్తిగా నీరు నిలిచిన పరిస్థితి ఏర్పడింది.దింతో ఆస్పత్రి లోపల గోనెసంచులు వేసి చెత్తబుట్టాలు,బకెట్లు పెట్టి ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యాన్ని అందిస్తున్నారు నవాబ్ పేట్ వైద్యులు.శిథిలమైన భవనం పైన పెచ్చులు ఊడిపోడుతుండడంతో ఎప్పుడు కూలిపోతుందో అని వైద్యులు బిక్కుబిక్కుమంటూ వైద్య సేవలు అందిస్తున్నారు.

★వ్యాధులను ఆహ్వానిస్తున్న ఆసుపత్రి వెనక భాగం....

ఆసుపత్రి వెనుక భాగం చూస్తుంటే ఆస్పత్రికి వచ్చే రోగులకు వ్యాధులు నయం అవడం ఏమో కానీ అదనంగా మరో వ్యాధి సోకడం ఖాయమని అనిపిస్తోంది.వాటర్ ట్యాంక్ లోపల పాకర పట్టడం దుమ్ముతో నిండి ఉండడం, పరిసరాలన్నీ గడ్డి మాయంగా ఆస్పత్రి ముందు భాగంలో ఆహ్వానిస్తూ నీరు నిలవడం కారణంగా సీజన్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది.ఇక ఉన్న రెండు మరుగుదొడ్లకు ఒక్కటి పని చేయక పొగ మరొక దానికి తలుపు సరిగా లేవు. గదులు కూడా శిథిలావస్థకు చేరుకోవడం దుర్వసన రావడం జరుగుతుంది.ఆస్పత్రి వెనక భాగంలో నుండి పాములు కూడా వస్తున్నట్లు వైద్య సిబ్బంది చెప్పుకొచ్చారు.ఏది ఏమైనా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైన నవాబుపేట ప్రభుత్వ ఆసుపత్రి పై దయతలిచి శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని నవాబ్ పేట్ మండల ప్రజలు కోరుతున్నారు.


చెత్తబుట్టలు,బాకెట్లు పెట్టి రోగులకు చికిత్స అందిస్తున్న దృశ్యం.


పెచ్చులుడుతున్న ఆసుపత్రి పై కప్పు.

# గ్రూప్ -1 మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

● మైనార్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం
● కె.వీణ.. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జులై 16)ః తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -ఎ (మెయిన్స్) సర్వీసెస్ ఎగ్జామినేషన్ కోసం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మైనారిటీ స్టడీ సర్కిల్ (హైదరాబాద్) ఉచిత కోచింగ్ ను అందిస్తోంది. రాష్ట్రంలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ ఉచిత కోచింగ్ కు ఈ నెల 19 వరకు దరఖాస్తు చేసుకోవాలి. తరగతులు ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు.మరిన్నివివరాల కోసం 040-23236112 .

# వికారాబాద్ జిల్లాలో ఏకలవ్య స్కూల్ ఏర్పాటు చేయాలని కేంద్ర ఎంపీకి వినతి

● ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్


కొండ విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న గోవింద్ నాయక్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 16)ఃవికారాబాద్ జిల్లాలో ఏకలవ్య మోడల్ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్ అన్నారు. మంగళవారం చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని తన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో వెనుకబడిన గిరిజనులు ఎంతోమంది ఉన్నారని వారికి ఏకలవ్య మోడల్ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కేంద్ర గిరిజన శాఖ మంత్రి తో మాట్లాడి నెలకొల్పేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# జాగ్రత్తలు తీసుకోవాలి

● ఎంపీడీవో రామకృష్ణ నాయక్


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 16)ఃగ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పంచాయతీ కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవాలని కుల్కచర్ల ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లులతో సీజనల్ వ్యాధుల నివారణకు చేపట్టిన చర్యలు,వన మహోత్సవం,ఎన్ పిఎ, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ గ్రామపంచాయతీ అభివృద్ధిలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులైన డయేరియా, కలరా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా చూడాలని,ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనుల వివరాలను అడిగి పలు సూచనలు చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని చెట్లు నాటే విధంగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదే విధంగా పంచాయతీ రికార్డులు, రిజిస్టర్ లు, బదిలీల ప్రక్రియ పై సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపివో కరీం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న అధికారులు.

# రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

● జీవో నెంబర్ 567 తో రైతులకు రుణమాఫీ కోతలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
● బీఆర్ఎస్ పార్టీ నాయకులు పడిగళ్ళ అశోక్


అశోక్,బీఆర్ఎస్ నాయకులు.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూలై16)ః కాంగ్రెస్ ప్రభుత్వం రుణామాఫీ పేరుతో రైతులను మోసం చేసిందని,రేషన్ కార్డు ఆధారితంగా ఉన్న వారి అందరిని ఒకే కుటుంబాన్ని పరిగణించి కుటుంబంలో ఒకే వ్యక్తికి రుణమాఫీ వర్తించేలా కుట్రలు పొందడం సరైంది కాదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పడిగళ్ల అశోక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆధార్ కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్ రేషన్ కార్డు డేటా ఒక్కటిగా ఉన్న వారికే రుణమాఫీ వర్తించేలా చేస్తామని జీవోలో చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు.ఆధార్ కార్డు, పాస్ బుకచ రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల సంఖ్యలో ఉన్నాయని అన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఊపదంప్పుడు ఉపన్యాసాలు తీర పీఠమెక్కినంక రైతుల నోట్ల మట్టి కొట్టడం సరైనది కాదు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం పాసుపుస్తకాల కోసం 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని అలాంటి వాళ్ళు కూడా ఈ జీవో ప్రకారం రుణమాఫీకి దూరం కావడం జరుగుతుంది అన్నారు.పీఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడించడం వలన చాలామంది రైతులు రుణమాఫీకి దూరం అవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 72 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని వాళ్ళందరికీ రుణమాఫీని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారం కోసం రుణమాఫీ పైన రైతులను రెచ్చగొట్టి తీరా ముఖ్యమంత్రి అయిన తర్వాత చేతగాని హామీలను అమలు చేయలేక అడ్డదారులు తొక్కుతుందని అన్నారు. ప్రస్తుతం నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో నిరంతరం పోరాడుతున్నారని, రాబోయే కాలంలో రైతులు కూడా ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

# భారీగా పంచాయతీ కార్యదర్శులు బదిలీలు


గ్రామ పంచాయతీ

తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (జులై 16)ః తాండూరు మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో గత నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న, సీనియర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం జిల్లా కలెక్టర్ బదిలీలకు ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా

ఆయా గ్రామాల్లో పని చేస్తున్న నాలుగురు సీనియర్ కార్యదర్శులు బదిలీపై వెళ్లారు. వీరితో పాటు మరో 11 మంది జూనియర్ కార్యదర్శులు బదిలీపై వెళ్లే అవకాశం ఉంది అంతారం కార్యదర్శిగా పని చేసిన ఇస్మాయిల్ మల్కాపూర్ గ్రామ పంచాయతీకి బదిలీపై వెళ్లారు. మల్కాపూర్ కార్యదర్శి మోన్యానాయక్ యాలాల మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీకి ,వీరా రెడ్డిపల్లిలో పని చేస్తున్న కిష్టప్ప బండమీదిపల్లి గ్రామా లకు బదిలీపై వెళ్లారు. బిజ్వార్లో పని చేస్తున్న ప్రవీణా ఇతర జిల్లాకు బదిలీ అవుతున్నట్లు అధికారులు తెలి పారు.దేవిధంగా మరో 11 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విశ్వనాథం, సత్యానారా యణరెడ్డి ,కరుణాకర్రెడ్డి,శృతి, రవి,యాదగిరి, బాల్ రాజ్, అశోక్, వెంకటప్ప, జయమ్మ, శివాజీరెడ్డి బదిలీపై వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

కొత్తగా వచ్చిన కార్యదర్శులు...

తాండూరు మండలం అంతారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా వీరప్ప, వీరారెడ్డిపల్లి గ్రామ కార్యదర్శిగా రవిందర్లు నియామితులైనట్లు అధికారులు తెలిపారు.20వ తేదీ తర్వాత బాధ్యతలు చేపటనున్నట్లు తెలుస్తోంది.

# 2008 డీఎస్సీ డిఎడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలి

● రాష్ట్ర రవాణా శాఖ క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన 2008 డీఎస్సీ డిఎడ్ అభ్యర్థులు


స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతి


మంత్రి పొన్న ప్రభాకర్‌కు ఇస్తున్న వినతి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 16): 2008 డీఎస్సీ లో క్వాలిఫై అయిన ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రవేట్ డీఎడ్ అభ్యర్థులు మంగళవారం నాడు హైదరా బాద్ లోని రవాణా శాఖ క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కలిసి ను కలిసి మెమోరండం అందజేశారు అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ... గతంలో డీఎడ్ డిఎడ్ 2007 .2009. ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులు 2008డిఎస్సి లో వేలువడిన నోటిఫికేషన్ లో ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ను కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులకు 2008. డీఎస్సీలో అవకాశం ఇవ్వలేదని దీంతో అభ్యర్థులంతా కోర్టు ను ఆశ్రయించడం జరిగిందన్నారు. దీంతో అభ్యర్థులంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008. డీఎస్సీలో అభ్యర్థులు అందరూ పరీక్ష రాయడం జరిగిందన్నారు. 2008 డీఎస్సీలో సెలక్షన్ లిస్ట్ మెరిట్ లిస్ట్ లో పేర్లు నమోదు ఉన్నాయని ఒరిజినల్ సర్టిఫికెట్స్ కూడా వెరిఫికేషన్ చేయడం జరిగిందని ప్రవేట్ డీఎడ్ అభ్యర్థులకు కోర్టు ద్వారా సెలక్షన్ అయినా అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా విత్ ఓల్డ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం అభ్యర్థులకు అభ్యర్థులకు అన్యాయం చేసిందని క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు వివరించడం జరిగిందన్నారు. దీంతో కోర్టు ఆర్డర్ పరీక్షలు రాసిన అభ్యర్థులకు 2008 డిఎస్సి లో కోర్టు ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 2008 డీఎస్సీలో అభ్యర్థులకు న్యాయం చేస్తామని ప్రకటించడంతో ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ లో 78 మంది కి కూడా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని క్యాబినెట్ మంత్రికి అలాగే అసెంబ్లీ స్పీకర్ కు వివరించారు.

దీంతో రవాణా శాఖ క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ డీఎడ్ అభ్యర్థులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, కిషోర్, ప్రవీణ్, రవి రాంప్రసాద్ వెంకటేష్, సురేందర్, .శ్రీనివాస్, అనూష, మంజుల, లత , కవిత ,విజయ, శ్రీలత, సునీత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ప్రకారమే ఎమ్మెల్యేను గౌరవించి ఆహ్వానించాం

● బిఆర్ఎస్ నాయకులు అనవసర రాజకీయాలు మానుకోవాలి ● జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 16):ఆర్కే పురం ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన బోనాలకు సంబంధించి దేవాలయాల చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ విషయంలో బిఆర్ఎస్ నాయకులు అనవసర రాజకీయాలు చేస్తున్నారని జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు.మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఆర్కే పురం బోనాల చెక్కుల పంపిణీ వ్యవహారంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ప్రోటోకాల్ ప్రకారమే గౌరవించి కార్యక్రమానికి ఆహ్వానించినప్పటికీ బిఆర్ఎస్ నాయకులు అనవసర రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు. బిఆర్ఎస్ నేతలు అవాకులు,చవాకులు వెళితే చూస్తూ ఊరుకోమన్నారు.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొనడం పట్ల బీఆర్ఎస్ నాయకులు గొడవ చేసి నీచ రాజకీయాలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని నియమించారన్నారు. ప్రభుత్వం కాంగ్రెస్ దే, కార్యక్రమము కాంగ్రెస్ ప్రభుత్వానిదే కాబట్టి కెఎల్ఆర్ కచ్చితంగా ఉంటారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేను పిలిచిన ఆమె స్వార్థం కోసం రాజకీయాలు చేస్తున్నారన్నారు.బిఆర్ఎస్ నాయకులు నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పైన అనవసర మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పథకాలు, కార్యక్రమాలలో కెఎల్ఆర్ వస్తారు సమస్యలు పరిష్కరిస్తారన్నారు.బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజలకు సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గౌడ్,బాలాజీ,జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే...

● రవాణా వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు ● పల్లెలకు వెళ్లే రోడ్లు బురదమయం ● ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెలన్నీ అస్తవ్యస్తం ● గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక అధికారులకు వినతులు ● పట్టించుకొని ప్రత్యేక అధికారులు


మురికి కుంటలను తలపిస్తున్న రోడ్డు.


క్కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జూలై16): గ్రామ సీమలే దేశానికి పట్టుకొమ్మలంటూ స్టేజిలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పల్లెల వైపు కన్నెత్తి చూడకపోవడంతో వర్షాకాలంలో పల్లెలకు వెళ్లే రోడ్లన్నీ మురికి కూపాలంగా మారినాయి. పల్లెలకు ప్రజలు నడచి వెళ్ళాలంటేనే భయపడుతున్నారు. రోడ్లన్నీ బురద మయంగా మారి ప్రజలను నరకయాతన పెడుతున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెలన్ని అస్తవ్యస్తంగా తయారైనట్లు ప్రజలు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని చాలా గ్రామాలకు రవాణా సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న ,ప్రజలు తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలంటూ అధికారులకు కోరిన కానీ వారు స్పందించకపోవడంతో సమస్య తీవ్ర రూపం దాల్చింది. ప్రత్యేక అధికారులకు వర్షాకాలం కంటే ముందు గ్రామాల నెలకొన్న సమస్యను పరిష్కరించాలని వినతిపత్రులు సమర్పించిన గాని వారు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక అధికారుల్లో ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలకు వెళ్లే రహదారులను సరిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సురేష్


స్పీకర్ చేతుల మీదుగా నియమాకపత్రం అందుకుంటున్న సురేష్.

మర్పల్లి,మేజర్‌న్యూస్(జూలై16) : మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పట్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ నియామకం అయ్యారు. మంగళ వారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం ఆయనకు అందజేశారు. మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ



వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తున్న ఎంపిడిఓ కుసుమమాధూరి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 16):ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామపంచాయతి పరిధిలో కొనసాగుతున్న, పూర్తిచేసిన వివిధ అభివృద్ధి పనులను మంగళవారం మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి, గ్రామపంచాయతి ప్రత్యేక అధికారిణి కుసుమమాధూరి పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలో మురుగునీటి పారుదలను గుర్తించి పైప్‌లైన్ ద్వారా శాశ్వత పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాధనలు పంపడానికి నిర్ణయించడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని వివిధ వార్డులలో ఉన్న 22 స్థంభాలకు వీధిలైట్లు వెలగడం లేదని గ్రామస్థులు తెలుపడంతో వెంటనే స్పందించిన ఆమె సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ బల్బులు ఏర్పాటుచేయించారు.అదేవిధంగా గ్రామపంచాయతి కార్యాలయంలో గర్భిణీలు, బాలింతలకు పోశకాహార విలువల గురించి ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లకు సూచనలు చేశారు. అనంతరం నర్సరిని సందర్శించి నాటేందుకు సిద్ధంగా వున్న 6వేల మొక్కలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మొక్కలను గ్రామపంచాయతికి కేటాయించబడ్డ 10శాతం భూముల్లోనే కాకుండ ప్రభుత్వ స్థలాలు, రహదారుల వెంట నాటించడం జరుగుతుందని ఎంపిడిఓ చెప్పారు. అక్కడినుండి క్రీడా ప్రాంగణం, హార్టికల్చర్ పండ్లతోటల పెంపకానికి సంబంధించి గోతులు తీసే కార్యక్రమాన్ని ఎంపిడిఓ పరిశీలించారు.కంపోస్టుయార్డ్‌ను సందర్శించిన అనంతరం వైకుంఠధామం వద్దకు చేరుకున్న ఎంపిడిఓకు అక్కడ మహిళలు, పురుషుల స్నానాల గదుల తలుపులు విరగగొట్టబడి వుండడాన్ని, తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గుర్తించి పంచాయతి కార్యదర్శితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా చనిపోతే వారి అంతిమ సంస్కారాలు నిర్వహించు వైకుంఠధామంలో స్నానాల గదుల తలుపులు, వాటర్ పైప్‌లు దొంగిలించడం విచారకరమన్నారు. పల్లెప్రకృతి వనంలో మొక్కలు అహ్లాదకరంగా పెరుగుతుండం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించేలా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా నిర్వహించాలని పంచాయతి కార్యదర్శికి ఎంపిడిఓ సూచించారు. అదేవిధంగా ఉపాధిహామి కూలీలో రోజ్‌గార్ సేవక్ దివాస్ కార్యక్రమాన్ని ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్‌కి సూచించారు. ఆయా అభివృద్ధి పనులను పరిశీలించిన సమయంలో ఎంపిడిఓ కుసుమమాధూరి వెంట ఏపిఓ మాధవరెడ్డి, పంచాయతి కార్యదర్శి, ఉపాధిహామి టెక్నికల్ అసిస్టెంట్ జయమ్మ , ఉద్యోగులు, సిబ్బంది, ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.


నర్సరీలో 4 రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ


వైకుంఠధామాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న ఎంపిడిఓ

# మతి స్థిమితం లేని వృద్ధురాలు శివారెడ్డి పేట చెరువులో పడి మృతి



చెరువులో తేలిన వృద్ధురాలి మృతదేహం.

వికారాబాద్,మేజర్‌న్యూస్ (జూలై16) : మతి స్థిమితం లేని వృద్ధురాలు ప్రమాదవశాత్తు శివారెడ్డిపేట చెరువులో పడి మృతి చెందిన సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. వికారాబాద్ సిఐ నాగరాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పూడూర్ మండలం, గొంగుపల్లి గ్రామానికి చెందిన జంగంగారి చంద్రమ్మ(65) గత శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయలుదేరింది. సాయంకాల నికైనా ఇంటికి రాకపోయేసరికి ఆమె కుమారులు నారాయణ, బందయ్యలు ఆ రోజు నుండి వెదుకు చున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో వికారాబాద్ పట్టణ పరిధిలోని శివారెడ్డి పేట చెరువు సమీపంలో కొడుకు నారాయణ వెతుకుచుండగా చెరువులో ఒక మహిళ బోర్లా పడి ఉన్నది, ఇది గమనించిన నారాయణ ఆమె శరీరం పైన ఉన్న చీరను బట్టి అలాగే చెరువు ఒడ్డున ఉన్న ఆమె సంచిని, మెడ పట్టీని బట్టి తన తల్లి చంద్రమ్మ లాగా ఉన్నదని ఇతరుల సాయంతో, మృతురాలు నీటిలోనుండి ఒడ్డుకు తీసుకువచ్చాడు. ఆమె తల్లి చంద్రమ్మ గా గుర్తించి, మృతురాలికి కండ్లు సరిగ్గా కనపడవని, మానసిక స్థితి సరిగ్గా ఉండేది కాదని, రెండురోజుల క్రితం మృతురాలు ఆ చెరువు వద్దకు వెళ్ళి కాళ్లు, చేతులు కడుక్కుందామని తన మెడ పట్టీని, సంచిని ఒడ్డున పెట్టి కాళ్లు, చేతులు కడుక్కుంటూ ఉండగా ప్రమాదవ శాత్తు చెరువులో పడి చనిపోయింది. తన తల్లి మృతిపై ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు కుమారుడు నారాయణ ఫిర్యాది చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పంటల సాగుపై సలహాలు, సూచనలు



రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 16): రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ రైతులకు పంటల సాగుపై సలహాలు, సూచనలు చేశారు. వర్షాకాలం పంటల సాగులో యాజమన్యా పద్ధతులు, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి రైతులు పంటలను సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో అనురాధ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో చేర్పించండి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ర్యాలీ ప్రారంభించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 16) : అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు మంచి పోషకాహారం అందుతుందని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో చేర్పించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడలో మంగళవారం అమ్మమాట అంగన్ వాడి బాట కార్యక్రమం ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో అంగన్ వాడిలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడానికి దోహదపడుతుందని, అంగన్ వాడి సిబ్బంది ఆదిశగా కృషి చేయాలని సూచించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి, పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దశల వారీగా అంగన్ వాడి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, అంగన్ వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంగన్ వాడి కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు అందిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 16) : నిత్యం స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపాలిటీ పనులు చేస్తున్న 230 మంది సిబ్బందికి రేయిన్ కోట్లను కమిషనర్ వేమన్ రెడ్డితో కలసి సిబ్బందికి అందించారు. ఈ మేరకు చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాలంలో సిబ్బంది కార్మికులు వర్షానికి ఇబ్బందులు పడకుండా ఈ రెయిన్ కోర్టులు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. కార్మికులు సిబ్బంది జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని రంగాలలో సిబ్బందిది కీలక పాత్ర అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ, బెజ్జంకి హరిప్రసాద్ రావు, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి రెయిన్ కోట్లు అందించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

● మాజీ వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 16): ఇలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు రేషన్ కార్డ్ ప్రమాణికంగా రుణమాఫీ అమలు చేస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ మాఫీ చేయాలని రేషన్ కార్డ్ ను తప్పనిసరి నేను నిబంధన ను తొలగించాలన్నారు.

# పండుగల సాయన్న జయంతిని ఘనంగా జరుపుకోవాలి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 16): తెలంగాణ ప్రజా వీరుడు, సామాజిక బహుజన ఉద్యమ నేత పండుగ సాయన్న జయంతిని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించు కుందామనితెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. నేడు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.

# ఎన్‌టీపీసీ చౌరస్తాలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఎన్‌టీపీసీ చౌరస్తా వద్ద స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 16) : జాతీయ రహదారి అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరస్తా వద్ద స్థానికులు రోడ్డు దాటుతున్న క్రమంలో నిత్యం ప్రమాదాలకు గురైతున్నారని, ట్రాఫిక్ అధికారులు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సూచించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఇన్స్‌ఫెక్టర్ రవి కుమార్, నేషనల్ హైవే అథారిటి అధికారులతో కలసి మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ పాస బ్రిడ్జి లేకపోడంతో రోడ్డు దాటుతున్న క్రమంలో ప్రమాదాలకు గురైతున్నారని, ఈ నెలలో ఇద్దరు ప్రమాదాలకు గురై మరణించారని, అధికారులు తగుచర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ సర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యటించడం కాదు కమిషనర్... సమస్యలను పరిష్కరించండి

● నడిరోడ్డుపై డ్రైనేజీ అస్తవ్యస్తం ● మురికినీరు పొంగిపొర్లుతున్న చర్యలేవి కమీషనర్
● మేడ్చల్ పురపాలక సంఘంలో మురుగునీరు నియంత్రణపై చర్యలు నిల్





మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 16) :దేశంలోనే మురుగునీటి శుద్ధిలో హైదరాబాద్ తర్వాత మేడ్చల్ పట్టణమే టాప్ వంటి మాటలు జోరుగా వినిపిస్తున్నా క్షేత్రస్థాయిలో ప్రవహిస్తున్న మురుగు నీరును అరికట్టడంలో మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డికి నియంత్రణ లేనట్లు స్పష్టమవుతోంది. నిత్యం మేడ్చల్ పురపాలక సంఘం ఉద్యోగి రామచందర్ ద్విచక్ర వాహనంపై పురపాలక సంఘం కమిషనర్ నాగిరెడ్డి పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని మాటలు తప్ప చేతలు మాత్రం కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ మ్యాన్ హోళ్ల నుంచి మురుగు నీటితో డ్రైనేజీ సైతం పొంగిపొర్లుతోంది. ఎక్కడో శివారు ప్రాంతాల్లో సమస్య నెలకొన్నదంటే అర్థం చేసుకోవచ్చు. కానీ మేడ్చల్ పట్టణంలోని ప్రధాన కూడలి 44వ జాతీయ రహదారిపై సత్య సాయి పెట్రోల్ బంక్ సమీపంలో, మేడ్చల్ పట్టణం నుంచి కిష్టాపూర్ గ్రామం వెళ్లే దారిలో డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. దీంతో వాహనదారులతో పాటు రోడ్డు మార్గం గుండా వెళ్లేవాళ్లు దుర్గంధం భరించలేక ముక్కులు మూసుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా పురపాలక సంఘం కమిషనర్ వెంటనే స్పందించి సదరు రోడ్లపై పారుతున్న మురుగు నీరు సమస్యను పరిష్కరించి ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్య విలువలు లేకుండా పాలన చేస్తున్న కాంగ్రెస్

**★భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ★బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడుతోపాటు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్లు**



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య విలువలు అడుగంటి పోతున్నాయని విలువలు లేకుండా పాలన చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ తోపాటు బడంగ్పేట్ అధ్యక్షుడు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్లు అన్నారు. సోమవారం నాడు ఖిలా మైసమ్మ దేవాలయం ఆవరణలో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించకుండా చెక్కులు పంపిణీ చేయడానికి వ్యతిరేకిస్తూ మంగళవారం గ్రీన్ హిల్స్ కాలనీలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరవింద శర్మ మాట్లాడారు.... ఐదు సార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు మంత్రిగా సేవలు అందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కాంగ్రెస్ నాయకులు అవమానించారని ప్రజాస్వామ్యంలో ఓటమిపాలైన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని ప్రోటోకాల్ లేకున్నా ప్రభుత్వ కార్యక్రమాల్లో స్టేజిపైకి పిలిచి చెక్కులు పంపిణీ చేయించడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుందని ప్రజాపాలనలో కాంగ్రెస్ నాయకులు తెచ్చిన మార్పు ఇదేనా అని ప్రశ్నించారు....? రాష్ట్రంలో నిత్యం అత్యాచారాలు దోపిడీలు జరుగుతూ ఉంటే ప్రభుత్వం కళ్లు మూసుకొని పాలన చేస్తుందని విమర్శించారు. నిరుద్యోగులంతా రోడ్లపైకి వచ్చే ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం వారిని నిర్దాక్షిణ్యంగా అనగదొక్కేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ సభలో సంపద సృష్టించి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వెంటనే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి, బడంగ్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి నియోజకవర్గ ఉద్యమకారులు కన్వీనర్ నేలకొండ శ్రీనివాసరెడ్డి, బడంగ్పేట్ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి, నాయకులు ఆకుల అరవింద, శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

**విద్యార్థినులను సన్మానించి 10వేలు ఆర్థిక సాయం అందజేసిన రేణురెడ్డి**

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 16) : యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో జరగనున్న రాష్ట్ర స్థాయి సంస్కృతిక కార్యక్రమాలకు గట్టు ఇప్పలపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు పూజ, నందిని, నవ్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణురెడ్డి సన్మానించి10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కూచిపూడి నృత్యాన్ని అభ్యసిస్తు రాష్ట్రస్థాయి సంస్కృతిక పోటీలకు ఎంపికైన పూజ, నందిని, నవ్యలను రేణురెడ్డి అభినందిస్తు, విద్యార్థుల ప్రతిభను వెలికి తీసిన డాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్‌కు ఈ సందర్భంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రేణు రెడ్డి మాట్లాడుతూ... గట్టు ఇప్పలపల్లి నుండి శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరగనున్న రాష్ట్ర స్థాయి సంస్కృతిక కార్యక్రమాలకు ఎంపిక కావడం ఎంతో సంతోషకరంగా ఉంది అని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చిన్నారులు ఎంపిక కావడం మా గ్రామానికి ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. చిన్నారులకు తన వంతు సాయం, సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పుడున్న ప్రైవేట్ పాఠశాలలలో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో చదివే చిన్నారుల ప్రతిభ, నైపుణ్యం ఎంతగానో ఉందని, ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభ కనబరచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రైతు బిడ్డ, పేదల పక్షపాతి, రేవంత్ రెడ్డి హయాంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తూ ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని, ఇలాంటి ముఖ్యమంత్రి మనకు ఉండడం ఎంతో సంతోషకరమని రేణు రెణురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, శెట్టి రాజశేఖర్, కిషన్ వాల్మీకి, దేశముని రాములు, ఊరుకొండ రామచంద్రి, నరేందర్ గౌడ్, శివ గౌడ్, జక్కుల మల్లేష్ , మచ్చేందర్, రాహుల్, పవన్ వాల్మీకి, శివశంకర్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో టిడిపికి పూర్వవైభవం ఆరంభమైంది

**– టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకార్ యాదిలాల్**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 16): ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయకుడు నాలుగోసారి ముఖ్యమంత్రి పదవిని ఆదిష్టించడాన్ని హర్షిస్తూ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం పెద్దమంగళవారం గ్రామానికి చెందిన టిడిపి మండల ఇంచార్జి ఎల్లమోని యాదయ్యగౌడ్ చేపట్టిన పాదయాత్ర మంగళవారం ఆమనగల్లు పట్టణానికి చేరుకుంది. ఏపీలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయకుడు సీఎం అయితే కర్నూల్ జిల్లా శ్రీశైలం భ్రమారంభ మల్లిఖార్జునస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేస్తానని గతంలో యాదయ్యగౌడ్ మొక్కుకున్నారు. ఈ మేరకు ఈనెల 14న మొయినాబాద్ మండలం చిల్కూరి బాలాజీ దేవాలయం వద్ద చేపట్టిన పాదయాత్ర బృందం ఆమనగల్లుకు చేరుకోవడంతో తెలుగుదేశంపార్టీ కల్వకుర్తి నియోజకవర్గ కో–ఆర్డినేటర్, టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాదయ్యగౌడ్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు అనుకూలంగా నినాదాలు చేస్తూ పట్టణంలో ప్రధాన వీధులమీదుగా పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో టిడిపి కి పూర్వ వైభవం ఆరంభమైందన్నారు.టీడీపీ జెండా పేదలకు అండా అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కోశాధికారి అర్థం నర్సింహ్మ, రాష్ట్ర వాణిజ్యసెల్ కార్యదర్శి కండె సత్యనారాయణ, టిడిపి నాయకులు గాజుల పద్మనాభం, కండె భాస్కర్, వజ్రలింగం, కాలే శివ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 16): కందుకూరు మండల పులిమామిడి గ్రామానికి చెందిన గోపాల్ దాస్ అంజయ్య అనారోగ్యంతో మణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అనెగౌని దామోదర్ గౌడ్ బాధిత కుటుంబానికి తన వంతు సహకారంగా ఏడు వేలఐదువందల రూపాయలు అందింది ఉదాత్తర భావాన్ని చాటుకున్నారు. ఆయన వెంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 1104 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 16):ఆమనగల్లు పట్టణంలో విద్యుత్‌శాఖ 1104 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.సాయిబాబా జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయ ఆవరణలో సాయిబాబా చిత్రపటం వద్ద యూనియన్ రాజేంద్రనగర్ రీజినల్ సర్కిల్ కార్యదర్శి లక్ష్మీనారాయణగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేయించి పంపిణీగావించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడిఈ శ్రీనివాసులు, ఏ.ఈ సీతారాములు, కందుకూరు డివిజన్ అడిషనల్ కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి మాదు నరేందర్‌రెడ్డి, స్థానిక లైన్ ఇన్‌స్పెక్టర్ అవ్వారి శ్రీశైలం, 1104 యూనియన్ నాయకులు నాగిళ్ల అశోక్, మొజం, భాను, యాదగిరి, జంగయ్య, అమ్మ, బిక్షపతి, జయేందర్, నరేష్, దేవిలాల్, సాయి, విద్యుత్‌శాఖ మహిళా ఉద్యోగులు రాజేశ్వరి, మమత, నీలమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): నాదర్గుల్లోని 9వ డివిజన్లో అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో పాటు కార్పొరేషన్ మేయర్ హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ 9వ డివిజన్ లో అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, ప్రోటోకాల్ కార్యదర్శి బంగారి బాబు, నాయకులు సుబాన్ యాదవ్, బంగారి అశోక్, బంగారి మురళి మోహన్ అంగన్వాడి టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు భవిత పునాది అంగన్వాడి కేంద్రాలు





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): మూడు సంవత్సరాల చిన్నారుల భవితకు పునాది ఫ్రీ ప్రైమరీ గా అమ్మ మాట అంగన్వాడి బాటలో చేర్పించండి.మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ చింతలకుంట అంగన్వాడి సెంటర్ వన్, గుర్రం గూడ అంగన్వాడి సెంటర్ టు మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ... అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని వీధి వీధి లో ర్యాలీతో 15నుండి 20 తారీకు వరకు నిర్వహిస్తూ చిన్నారుల భవిత పునాదికి అంగన్వాడి సెంటర్లలో చేర్పించాలని తల్లిదండ్రులందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ స్కూల్లోకి పంపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేక ఉన్న ఆదాయము ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు, అంగన్వాడి టీచర్ సుకన్య కుమారి,తల్లులు నవీన, పూజ,లక్ష్మి,విమల, ఏ డబ్ల్యుటి వి.రజిని,వి విజయలక్ష్మి, డ్వాక్రా మహిళలు ఎస్ రాణి, డి ధనమ్మ,ఏఎన్ఎం ధనలక్ష్మి, ఆశ వర్కర్ ఉషారాణి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



మంచాల, మేజర్ న్యూస్ (జులై 16) : అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. సీఐ బాబ్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన శివరాల కిషన్ (45) వృత్తి రీత్యా డ్రైవర్, మంగళవారం ఉదయం కడుపు నొప్పితో బాధపడుతూ మండల కేంద్రంలోని ఎండీ యూనస్ ప్రథమ చికిత్స సెంటర్ కు వచ్చి డాక్టర్ కోసం వేచి ఉండగా, వాంతులు, విరేచనాలు ఎక్కువ అవ్వడంతో బాత్రూం కి వెళ్లి అక్కడే కుప్పకూలి చనిపోయాడు. గమనించిన ప్రథమ చికిత్స సెంటర్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి మృతదేహన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అను మానస్పద కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రెచ్చిపోతున్న వీధి కుక్కలు

● రోజుకో చోట కుక్కల దాడులు ● కుక్కకాటు దాడులను పట్టించుకోని యంత్రాంగం ● ప్రాణాంతకంగా మారుతున్న కుక్కకాటు ● శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నాలు శూన్యం ● దారి వెంట వెళ్లాలంటే వణుకు పుట్టిస్తున్న వీధి కుక్కలు ● వీధి కుక్కల సమస్యలను పరిష్కరించాలని కమీషనర్ కు వినతి ● కుక్కల నుంచి ప్రజలు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి : బీజేపీ మేడ్చల్ పురపాలక సంఘం ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్



కుక్కల సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 16) :దారివెంట నడవడానికి జనం జంకుతున్నారు. వీధుల్లో పిల్లలని పంపడానికి పిల్లల తల్లిదండ్రులు భయపడుతున్నారు. పిల్లలు, పెద్దలు ఎవరైనా కనపడితే చాలు కుక్కలు మీదపడి దాడి చేయడమే కాదు ప్రాణాలు సైతం తీసే స్థాయికి వెళ్తున్నాయని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పట్టణాల్లోనే కాకుండ మండలంలోని గ్రామాలలో వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. ప్రాణాంతకంగా మారుతున్న వీధికుక్కల దాడులపై అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. నిత్యం ఏదో ఒకచోట నిత్యం ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో కుక్క కాటుకు గురై ప్రాణాపాయస్థితిలో చికిత్స పొంది బతికి బయటపడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి. అధికారులు పక్కా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు ఫలితంగా ఎటు చూసిన గుంపుల కొద్ది పట్టణంలోని, మండలంలోని గ్రామాలలో కుక్కలు వీధుల్లో తిరుగుతు మనుషులు కనబడితే చాలు మీద పడుతున్నాయి. ఇష్టమొచ్చినట్లు ఎక్కడపడితే అక్కడ కొరికి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఇటీవల అనేక సంఘటనలు జరిగినప్పటికీ అధికారులు స్పందించడంలో జాప్యం చేస్తున్నారు. మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో కుక్కకాటు సంఘటన ఎక్కడో ఒకచోట జరుగుతూనే వుంది. కుక్కలు గుంపులు ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటనలు సైతం ఉన్నాయి.

శాశ్వత పరిష్కారం లేదా :

వీధి కుక్కల నివారణకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం వెతకాల్సిన అవసరం వుంది. అనేక ఏళ్ళుగా గ్రామ సింహాలు రెచ్చిపోయి దాడులు చేస్తున్నాయి. ఇంత దారుణం చోటు చేసుకున్నప్పటికీ శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడడం లేదు. కుక్కలకు టీకాలు ఇచ్చే కార్యక్రమం అంతంగా ప్రయోజనం ఇవ్వడం లేదు. కుక్కలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో, పట్టణాల్లో ఎటు చూసినా కుక్కలు గుంపులుగా కనిపిస్తున్నాయి. గతంలో కుక్కల్ని చంపేవారు. ఇటీవల పట్టించుకోవడం లేదు. పెంపుడు కుక్కల యజమానులకు కఠిన ఆదేశాలు ఇచ్చి, వీధి కుక్కల్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది. కుక్కల్ని చంపే పద్ధతికి స్వస్తి చెప్పారు. అయితే కుక్కల్ని పట్టుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వదిలివేయాలి. ఇలా కుక్కల సంతతి పెరిగే అవకాశం ఉండదు. కానీ దీనిపై అధికారులు దృష్టి పెట్టడం లేదు. గ్రామాల్లో అయితే అధికారులు కుక్కల నియంత్రణ గాలికి వదిలేశారు. ఇక రాత్రుల్లో బయటకు వెళ్లాలంటే జనం జంకుతున్నారు. కుక్కల గుంపులు ఎక్కడ మీద పడి దాడి చేస్తాయోననే భయం పట్టుకుంది. ఇప్పటికైనా అధికారులు కుక్కల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్కల నుంచి ప్రజలు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి : బీజేపీ మేడ్చల్ పురపాలక సంఘం ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ప్రజలను, చిన్నారులను ఇబ్బందులకు గురిచేస్తున్న కుక్కల గుంపు నుంచి కాపాడాలి. కుక్క కాటు వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పురపాలక సంఘం కమిషనర్ నాగిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని మంగళవారం మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



## పీర్జాదిగూడలో ఆధునిక లైబ్రరీ ఏర్పాటు చేయండి

● రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కి తుంగతుర్తి రవి వినతి



రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ను సన్మానిస్తున్న తుంగతుర్తి రవి

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 16)ః పీర్జాదిగూడలో నగరపాలక సంస్థ పరిధిలో ఆధునిక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ను కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కోరారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియమితులైన రియాజ్ ను తుంగతుర్తి మంగళవారం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు అత్యంత ఉపయోగకరమైన గ్రంథాలయం నగరంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జ్ఞాన భాండాగారాలుగా గ్రంథాలయం విద్యార్థులు, యువత, వృద్ధులు అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాలకు ఎంతో అవసరమని అన్నారు. అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచి, ఇంటర్నెట్ సదుపాయం, అన్ని వసతులతో కూడిన ఆధునిక గ్రంథాలయం ఏర్పాటు ఆవశ్యకత ఉందని చైర్మన్ రియాజ్ దృష్టికి తెచ్చామని తెలిపారు.

## ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



ఫర్టిలైజర్స్ దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఏవో గోపాల్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 16): వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ మంగళవారం బొంరాస్‌పేట్, తుంకిమెట్ల గ్రామాల్లోని ఫర్టిలైజర్స్ దుకాణాలు, రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని దుకాణ యజమానులకు సూచించారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 16)ః గ్రామాల్లో ని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మేడ్చెల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం రోజున జె సి ఛాంబర్ లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లాలోని ప్రతి మండలంలో సర్వే అండ్ ల్యాండ్ శాఖలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములను పర్యవేక్షించే బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉందన్నారు. ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. సెంటు భూమిని కూడా అన్యాక్రాంతం కాకుండా చూడాలని, సర్వే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ , డిప్యూటీ ఇన్స్పెక్టర్ లు,మండల సర్వేయర్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్‌పర్సన్‌ను కలిసిన బంగ్లా యాదయ్య గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 16)ః తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని మంగళవారం దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగ్లా యాదయ్య గౌడ్, అతని కుమారుడు అభి గౌడ్, కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



నూతన బోరు ప్రారంభిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 16)ః పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థులకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పి నూతన బోరు వేయించి విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు, స్థానిక నాయకులు బీమ్ భాస్కర్, కృష్ణయ్య, బాలకృష్ణ, పులింగ చిన్న వెంకటేష్, అంబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయానికి రూ.50వేల విరాళం అందజేసిన అర్జున్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 16)ః వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని శివ రెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు అర్జున్ రెడ్డి రూ. 50 వేలు విరాళాలం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఒడిదుడుకుల కాలంలో ప్రతి ఒక్కరూ భక్తి భావన అలవర్చుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఇంకా తన వంతు సహాయాన్ని అందజేస్తామని అన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సీసీ రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 16) : పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను మంగళవారం పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పర్యవేక్షించారు. మున్సిపల్ పరిధిలోని సప్తగిరి కాలనీలో దాదాపు 5లక్షల 50వేల సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ పనుల్లో నాణ్యతలోపించకుండా పనులు పూర్తి చేయాలని సదరు గుత్తేదారుకు సూచించారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో కనీస సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు కల్పించడానికి కౌన్సిల్ పెద్ద పీఠవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుర్వి రవీందర్, నాయకులు సామల బుచ్చి రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రంగనాయకులు, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.